సూర్య

ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా

మంగళవారం,9 జనవరి 2024

1

# మళ్లీ ఆచంటనుండే పోటీ -టిడిపి నేత పితానిపై 30 వేల మెజారిటీతో గెలుస్తాం

**- మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు**




**పోడూరు,మేజర్‌న్యూస్:** వచ్చే ఎన్నికల్లో ఆచంట నుంచి తిరిగి పోటీ చేస్తానని ఎమ్మెల్యే చెరుకువాడ శ్రీరంగనాదరాజు చెప్పారు. పోడూరు మండలం తూర్పు పాలెంలో ఆయన కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మాజీ మంత్రి పితాని సత్యనారాయణ తనను వ్యక్తిగతంగా విమర్శించడంను తీవ్రంగా ఖండించారు. ఈసారి పితానిపై 30 వేల మెజారిటీతో విజయం సాధిస్తానని చెప్పారు.

పితానికి కాపులంటే పడదని అందుకే ఆచంట జనసేన ఇన్ చార్జి చేగొండి సూర్య ప్రకాష్‌ను పిలవక పోవడంను ఆయన తీవ్రంగా ఖండించారు. ప్రభుత్వం పేదలకు భూసేకరణ విషయంలో వారు నివాసముంటున్న గ్రామాల్లోనే స్థలాలు ఇవ్వాలని పట్టుబట్టడంతో కొంత సొమ్ము ప్రభుత్వం, మిగిలిన సొమ్ము లబ్ధిదారులు వేసుకునే స్థలాలు ఇవ్వడం జరిగిందని దీనిని అవకతవకలుగా చెప్పడం సరికాదు అన్నారు, వేరే నియోజకవర్గాల్లో 30 కిలోమీటర్ల అవతల భూమి సేకరించి ఇచ్చారని ఆచంటలో మాత్రం ఏ మండలానికి మండలంలో భూమి లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందన్నారు.

# ఓటర్ల సవరణ దరఖాస్తులు యుద్ధప్రాతిపదికన పరిష్కరించాలి



**పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలు పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**

**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణకు అందినదరఖాస్తులనుయుద్ధప్రాతిపదికన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులనుఆదేశించారు.స్థానిక కలెక్టరేట్లోని గౌతమి సమావేశపు హాలు నుండి ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ,పోలింగ్ కేంద్రాలలో కనీస ప్రాథమిక సౌకర్యాలు ఏర్పాటు తదితర అంశాలపై నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారులతోకలెక్టర్‌వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జిల్లాలో ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణలో అందిన ఫారం-6,7,8 దరఖాస్తులు 7 వేల 800 వరకు ఉన్నాయని, వాటినినిర్దేశించినసమయంలోగా ఎటువంటి పొరపాటులేకుండాపరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. చనిపోయిన, ఓటర్ల జాబితాలో రెండుసార్లు నమోదైన ఓట్లతొలగింపునకు మరియు కొత్తగా ఓటరు నమోదుకు అందిన దరఖాస్తుల పరిష్కారంలోఎక్కడా ఏ పొరపాటుకు తావివ్వకుండా ఎన్నికలకమిషన్ నిర్దేశిం చిన నియమ,నిబంధనలు పూర్తిస్థాయిలో పాటించాలన్నారు.

పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, టాయిలెట్స్, ఇంటర్నెట్ కనెక్షన్, విభిన్న ప్రతిభా వంతుల సౌకర్యార్థం రాంపులు ఏర్పాటు వంటి కనీస ప్రాథమిక సౌకర్యాలను వెంటనే పూర్తి చేయాలనీ కలెక్టర్ అధికారులను ఆదేశించారు.80 ఏళ్ళు వయస్సు నిండిన ఓటర్లను పోలింగ్‌బూత్‌స్థాయి అధికారులువారి ఇంటివద్దకు వెళ్లి పరిశీలించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి,డిఆర్ఓ ఎం.వెం కటేశ్వర్లు, పంచాయతీ రాజ్‌ఎస్ఈకె దారేశ్వర రావు, ఇంచార్జ్ డిఎంహెచ్ఓ డా.నాగేశ్వరరావు, డిఆర్‌డిఏ పీడీ విజయ రాజు, ఎస్‌డిసి గీతాంజలి, కలెక్టరేట్‌ఎన్నికల విభాగం సూపరింటెం డెంట్‌చల్లన్న దొర, కలెక్టరేట్ ఏఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు. ప్రభృతులు పాల్గొన్నారు.

# సాంప్రదాయం ముసుగులో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే చర్యలు

**సమాచారం తెలిస్తే టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్ చేయండి జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి**



**ఏలూరు, మేజర్‌న్యూస్ :** సంక్రాంతి పండుగ రోజులలో సాంప్రదాయ క్రీడలు అనేపేరుతోఅసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు అని ఏలూరు జిల్లా ఎస్‌పి మేరీ ప్రశాంతి హెచ్చరించారు.అసాంఘిక కార్యకలాపాల నిర్వాహకు లకు హెచ్చరికలు జారీ చేశారు.కోడిపందాలు, పేకాట, నిర్వహుకులపై కఠిన చర్యలు తీసుకుంటామని సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.జూదం అనే వ్యసనం ప్రజల జీవితాలను నాశనం చేస్తుందని,అసాంఘిక కార్యకలాపాలలో పాల్గొనే వారిని ఎట్టి పరిస్థితులలో ఉపేక్షించబోమని వివరించారు.కోడి పందాలు, కోడి కత్తులు తయారీదారులు పేకాట, నిర్వహకుల పై ఇప్పటికే జిల్లా వ్యాప్తంగా బైండోవర్ కేసులు నమోదు చేశామని,వారిపై గట్టి నిఘా ఉంచడం జరుగుతుందని వివరించారు. కోడి పందాలు, జూదం, వంటి వాటి వలన కొంతమంది సులభంగా డబ్బులు సంపాదించాలని ఆశపడిపందేలుకాసి వారి ధనాన్ని నష్టపోతున్నారన్నారుని ఎస్‌పి తెలిపారు.దీనివలనవారి కుటుంబాలలో పండగ పూట వారి జీవన విధానం అస్తవ్యస్తం అయ్యే అవకాశం ఉందన్నారు. కనుక జిల్లాలో ఎక్కడా కోడి పందాలు, జూదం నిర్వహించకుండా వుండేందుకు గతంలో వీటిని నిర్వహిస్తూ, ఆడుతూ పట్టుబడిన వారు మరల వాటి జోలికి వెళ్లకుండా బైండవర్ చెయ్యడం జరుగుతుందన్నారు. గతంలో కోడిపందాలు, పేకాట, నిర్వహించిన ప్రదేశాలపై, నిర్వాహకులపై ప్రత్యేక నిఘా ఉంచామన్నారు. సంక్రాంతి పండుగను పురస్కరించు కొని ఎవరైనా జిల్లాలో కోడి పందాలు నిర్వహించినా, పందేలు నిర్వహణకు స్థలాలు, భూములు ఇచ్చినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ పి మేరీ ప్రశాంతి హెచ్చరించారు.కొందరు యువకులు జూదం అనే వ్యసనానికి బానిసలై తమ ఉజ్వల భవిష్యత్తు ను నాశనం చేసుకుంటున్నారన్నారు.

జూదంలో కోల్పోయిన డబ్బులను సంపాదించడానికి చిన్న చిన్న దొంగతనాలుచేయటానికి సైతం వెనుకాడట్లేదన్నారు. యువత ఇటువంటి కేసులలో ఉంటేవారి భవిష్యత్తు అంధకారమవు తుందని, ఇతర దేశాలలో ఉద్యోగాల కొరకు వెళ్లే వారికి, ప్రభుత్వ ఉద్యోగాలు పొందే సమయములో పాస్ పోర్ట్ పొందే సమయాలలో ఈ కేసులు అడ్డంకిగా మారి యువత జీవితాలు అధో గతిపాలవుతాయనీ తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నట్లు తెలిసిన వెంటనే సంబంధిత లిపోలీస్ స్టేషన్ వారికి లేదా డయల్ 100, 112 లేదా 8332959175 కు, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో టోల్ ఫ్రీ నెంబర్ 14500 ఫోన్ 073826 23669 నంబర్ లకి ఫోన్ చేసి సమాచారం తెలియ చేయాలి అని కోరారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీస్ శాఖకు సహకరించాలని, దీని వలన ప్రజలకు మెరుగైన సేవలను అందించగలమని జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి తెలిపారు.

## యువతి హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు, జరిమానా

**ఏలూరు క్రైమ్, మేజర్ న్యూస్:** ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ట్ జడ్జ్ రామ్ గోపాల్ పెదవేగి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 200/2020 యూ /ఎస్ 302,201 ఐ.పి.సి పెదవేగి పోలీస్ స్టేషన్ కేసులో ముద్దాయి అయిన గుజ్జల సందీప్ తండ్రి కుటుంబరావు వయస్సు 24 సంవత్సరాలు అనే వ్యక్తికి యావజ్జీవ ఖైదు విధించారు. నాగులుదేవునిపాడు దెందులూరు మండలానికి చెందిన ఆ యువకుడికి పై కేసులో నేరం రుజువు అయినందున జీవితకాల ఖైదు శిక్ష, వెయ్యి రూపాయలు జరిమానావిధించారు. జరిమానా చెల్లించని ఎడల నెల రోజులు పాటు అదనంగా జైలు శిక్ష విధిస్తూ ఫస్ట్ అడిషనల్ డిస్టిక్ జడ్జ్ సోమవారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. 2020వ సంవత్సరం జూలై 7వ తేదీన ముందూరు విఆర్ఓ శివ కనక వెంకట అప్పారావు ఇచ్చిన రిపోర్టు ప్రకారం మందూరు గ్రామము దగ్గరలో ఉన్న పోలవరం గుడి కాలువ గట్టు ప్రక్కన ఉన్న మట్టిదిబ్బల దగ్గర గుర్తుతెలియని సుమారు 30 సంవత్సరాలు వయసు కలిగిన మహిళ శవమును ఉన్నట్లు ఫిర్యాదు చేశారు. ఆ శవాన్ని పరిశీలన చేసి ఆడ మనిషి శవం మెడకు చున్నీతో బిగించబడి ఉన్నట్లు ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి పెదవేగి ఎస్ ఐ వెంకట్ నాగరాజు కేసును నమోదు చేయగా అప్పటి ఏలూరు ఇన్స్పెక్టర్ అనసూరి శ్రీనివాసరావు సదరు కేసులో దర్యాప్తును పూర్తి చేసి ముద్దాయి అయిన ఉజ్జల సందీప్ అను అతనిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టి రిమాండ్ విధించారు. సదరు కేసులో దర్యాప్తును పూర్తి చేసిన అనంతరం కోర్టు వారికి ఛార్జ్ షీట్ ను సమర్పిం చారు.న్యాయస్థానంలో పిపి లక్ష్మణ్ నాయక్ వాదనలను వినిపించి ముద్దాయికి శిక్ష పడటలో ప్రాసిక్యూషన్ తరఫున వాదించారు. ఈ కేసులో ప్రాసిక్యులకు సహాయము సాక్షులను కోర్టు వారు ఎదుట ప్రవేశపెట్టిన పెదవేగి ఇన్స్పెక్టర్ కొండవీటి శ్రీనివాసరావు,ఎస్సై లక్ష్మణ్, కోర్టు హెడ్ కానిస్టేబుల్ ఎం.వాసు, కోర్ట్ మానిటరింగ్ సెల్ అధికారులు సహకరించా రు.

# స్పందన సమస్యలకు శాశ్వత పరిష్కారం

**భీమవరం, మేజర్ న్యూస్:** "స్పందన" ద్వారా వచ్చే అర్జీలకు శాశ్వత పరిష్కారం చూపాలని సంబంధిత శాఖల అధికారులను జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లా నలుమూలల నుండి వచ్చిన ఫిర్యాదుదారుల నుండి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి డా.ఆర్సీ ఆనంద కుమార్, డిఆర్డిఏ పిడి యన్ వియస్ ప్రసాద యాదవ్, డియస్పి బి.శ్రీనాథ్ లతో కలసి జిల్లా జాయింటు కలెక్టరు అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింట్ కలెక్టరు మాట్లాడుతూ ఫిర్యాదుదారుల విజ్ఞప్తులను సంబంధిత అధికారులు క్షేత్ర స్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి పారదర్శకంగా విచారణ చేయాలన్నారు. అర్జీదారులుసంతృప్తిచెందేలానిర్ణీతగడువులోపుగాతప్పక పరిష్కరించాలన్నారు. బియాండ్ ఎస్ఎల్ఏ, రీఓపెనింగ్ లేకుండా అర్జీదారులు సంతృప్తి చెందేలా అర్జీలను పరిష్కరించాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు. ఈ రోజు స్పందన కార్యక్రమం ద్వారా అర్జీదారుల నుండి 289 అర్జీలను స్వీకరించడం జరిగింది. అర్జీలలో కొన్ని ఇలా ఉన్నాయి.వీరవల్లి సీతామహా లక్ష్మి పాలకోడేరు మండలం వెంప్ర గ్రామ నివాసి. నా మూడు సెంట్లు స్థలంలో ఉన్న ఇంటిని మాయమాటలు చెప్పి కొడుకు వ్రాయించుకుని, నన్ను ఇంటి నుండి బయటకు గెంటివేసాడు. నాకు న్యాయం చేయండని కోరియున్నారు. వాసా సత్యాలింగం పాలకొల్లు మండలం దగ్గులూరు గ్రామం నివాసి. నా చిన్న కొడుకు ప్రభుత్వ ఉద్యోగం చేస్తుండగా మరణించారు. యన్ వోసి ఇస్తే రూ.10 లక్షలు ఇస్తానని నమ్మపలికి రూ.50 లక్షలు రాగా సొమ్ముతో నా కోడలు పుట్టింటికి వెళ్ళి వేరే పెళ్ళి చేసుకుంది. వృద్ధులు అయిన మమ్ములను అన్యాయం చేసింది. మాకు న్యాయం చెయ్యగలరని వారు కోరారు. మంతెన వెంకట రామ



కృష్ణరాజు అత్తిలి మండలం కొమ్మర గ్రామ నివాసి. పాలూరు ఛానల్ పంటకాలవపై పైపు నెంబరు 25 బోదెను చేపల చెరువు త్రవ్వియున్నారు. క్రింద పంట చేలకు చాలా నష్టం జరుగుతుంది. విచారణ చేసి, న్యాయం చెయ్యాలని కోరారు.

గండికోట కుమారి పెంటపాడు మండలం పరిమెళ్ళ గ్రామ నివాసి. ప్రభుత్వ వారు ఇంటి స్థలం మంజూరు చేసారు. ఇల్లు కట్టుకుందాం అంటే కొందరు వ్యక్తులు అడ్డుతగులుతున్నారు. నా భర్త చనిపోయారు. ఇద్దరు పిల్లలతో ఉంటున్నాను. నాకు ఉన్న ఇబ్బందులను తొలగించాలని కోరారు. గుద్దడి వెంకాయమ్మ భీమవరం మున్సిపాలిటీ 7 వ వార్డు గాంధీనగర్ లెప్రసీ కాలనీ నివాసి. నా ఆధారు కార్డు రెన్యువల్ అవ్వడంలేదు. వేలిముద్రలు పడక రేషన్, పెన్షన్ రావడం లేదు.నా పరిస్థితిని అర్థం చేసుకుని న్యాయం చేయాలని కోరియున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి డా.ఆర్సీ ఆనంద కుమార్, డిఆర్డిఏ అధికారి యన్ వియస్ ప్రసాద యాదవ్, డిఎస్పీ బి శ్రీనాథ్, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు, వయోవృద్ధుల సంక్షేమ ట్రిబ్యునల్ అప్పిలేటు సభ్యులు మేళ్ళం దుర్గాప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలదేవి పేటలో ఘనంగా వంగవీటి రంగా విగ్రహావిష్కరణ

**ముఖ్య అతిథిగా హాజరైన వంగవీటి రాధా**



**టి.నర్సాపురం,మేజర్‌న్యూస్:** టి.నర్సాపురం మండలంలోని తిరుమల దేవిపేట గ్రామంలో ఆదివారం సాయంత్రం వంగవీటి యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన స్వర్గీయ వంగవీటి మోహనరంగా విగ్రహాన్ని ఆయన తనయులు వంగవీటి రాధా కృష్ణ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నేత జెట్టి గురునాధరావు ,జంగారెడ్డిగూడెం మండల జడ్పీటీసీ పోల్నాటి బాబ్జి ,కరాటం సాయి ,పారె పల్లి రామారావు ,పులి శ్రీరాములు ,నాగం శివ ,దాకారపు కృష్ణ, మండల కాపు నాయకులు,వంగవీటి రంగా, రాధా అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఘన విజయం చేసిన మండల, గ్రామ కాపు నాయకులకు, వంగవీటి అభిమానులకు, బడుగు బలహీన వర్గాలకు ప్రజలకు వంగవీటియూత్ కృతజ్ఞతలుతెలిపింది.

## ఆటో డ్రైవర్ల జీవితాలను రోడ్లపై పడవేయవద్దు



**కొయ్యలగూడెం,మేజర్ న్యూస్:** రాజకీయాల సౌలభ్యం కోసం ఆటో డ్రైవర్ల జీవితాలను రోడ్లపై పడవేయవద్దని కొయ్యలగూడెం మండల ఆటో యూనియన్ సభ్యులు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాలు కల్పిస్తామని వివిధ పార్టీలు ప్రకటించడం పట్ల ఆటోలు నడుపుకొని జీవనం కొనసాగించే ఆటో డ్రైవర్ల కడుపు కొట్టినట్లుఅని ఆటో డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొయ్యలగూడెం మండలం ఆటో యూనియన్ సభ్యులు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కమిటీ సభ్యురాలు గంగిరెడ్ల మేఘలాదేవికి, ఎంపీపీ గంజిమల రామారావుకు మాజీ ఎంపీపీ మట్టా సత్యనారాయణకు, తాసిల్దార్ పి నాగమణికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మేఘాల దేవి ఇంటి వద్ద ఆమెతో ఆటో డ్రైవర్లు మాట్లాడుతూ ప్రభుత్వంపై ఆధారపడకుండా ఆటో నడుపుకుంటూ తమ కుటుంబాలను పోషించుకుంటున్నామని , మహిళా ప్రయాణికులే మా జీవన ఉపాధిగా మనుగడ సాగించుకొనుచున్నామని, రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ప్రత్యామ్నాయన్ని చూపించకుండా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రవేశపెట్టడం వలన ఆటో డ్రైవర్లు అంతా తమ కుటుంబాలతో రోడ్లపై పడి ఆత్మహత్యలు చేసుకునే పరిణామాలు ఉన్నాయని పేర్కొన్నారు.ఈ విషయాలను గమనించి వివిధ పార్టీలకు చెందిన రాజకీయ నాయకులు తమ రాజకీయ సౌలభ్యం కోసం తమ పొట్టలు కొట్టవద్దని ఆమెకు వివరించారు. మేఘాలాదేవి స్పందిస్తూ తమ సమస్యను తెలుగుదేశంపార్టీఅధినేత నారాచంద్రబాబు నాయుడు వద్దకు తీసుకువెళ్లి న్యాయంచేకూర్తామని ఆమెఆటోడ్రైవర్లతో పేర్కొన్నారు. ఆటోడ్రైవర్ల అంతాపట్టణంలో పాదయాత్రగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షులు సభ్యులు పాల్గొన్నారు.

## అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయడమే జగనన్న ధ్యేయం

**ఎమ్మెల్యే వెంకట ప్రతాప్**



**ఆగిరిపల్లి మేజర్ న్యూస్:** అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పెన్షన్ అందజేయడమే ముఖ్యమంత్రి వైయస్ జగనన్న ధ్యేయంమని నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు అన్నారు. మండల కేంద్రమైన ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం నూతనంగా మంజూరైన పెన్షన్లు మరియు పాత పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంకట ప్రతాప్ పాల్గొని, వైఎస్సార్ పెన్షన్ కానుక నూతనంగా మంజూరైన పెన్షన్లు పంపిణీ మరియు పెంచినరూ.3000 /ల పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగనన్న మరల ముఖ్యమంత్రి అవుతారని,2014-19 వరకు అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 650 హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చి ఏ ఒక్క పని చేయలేదని, మరలా 2024 లో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కావాలని, ఆయన వస్తేనే సంక్షేమ పథకాలు అన్ని సక్రమంగా జరుగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి గోళ్ళ అనూష ఇస్సాకు, జెడ్పీటీసీ పిన్ని బోయిన వీరబాబు, రాష్ట్ర పెరికి కార్పొరేషన్ డైరెక్టర్ అతి పార్వతి, వైసీపీ మండల కన్వీనర్ పలగాని నరసింహారావు, జిల్లా వైసీపీ కార్యదర్శి మచ్చ హరిబాబు, పి శంకర్రావు, మండల వ్యవసాయ శాఖ సలహా మండలి చైర్మన్ దాసరి వెంకట రామారావు, మండల జేసీఎస్ కన్వీనర్ నందూరు భాస్కర్ ప్రసాద్, జిల్లా వైసీపీ ఉపాధ్యక్షురాలు పావన జ్యోతి, పలువురు ఎంపిటిసిలు,గ్రామ సర్పంచులు, బ్యాంకు ప్రెసిడెంట్ లు,గ్రామ పార్టీ అధ్యక్షులు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన పించను పంపిణీ కార్యక్రమం



కుక్కునూరు,మేజర్‌న్యూస్: నూతన పింఛను పెంపు కార్యక్రమం, మండల పరిషత్ కార్యాలయం నందు నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు మరియు నియోజకవర్గ ఇంఛార్జి తెల్లం రాజ్యలక్ష్మి బాలరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైయస్సార్ పింఛను కానుక పంపిణీ, నియోజకవర్గంలో సోమవారం కూడా సంబరాలు అంబరాన్ని అంటాయి అని 3000 పింఛన్ నగదును అందుకుని లబ్ధిదారులు మురిసిపోయారని, అవ్వ తాతల మొహాల్లో సంతోషం వెల్లివిరిసింది అన్నారు.కుక్కునూరు మండల వ్యాప్తంగా కొత్తగా 78 పెంక్షన్ లు గాను 2 లక్షల 34వేలు రూపాయలు మరియు మండలం మొత్తం 5375 మంది లబ్ది దారులకు గాను 1కోటి 51లక్షల 75వేల రూపాయల చెక్కును అందించాము అని వాటిని యుద్ధ ప్రాతిపదికన వాలంటీర్స్ పంపిణి చేస్తారు అని అన్నారు... అనంతరం అవ్వ,తాతలు అక్క చెల్లమ్మలు అందరూ సీఎం శ్రీ వైయస్ జగన్ మోహన్ రెడ్డికి అండగా నిలవాలని పిలుపునిచ్చారు, ఇప్పటివరకు ప్రతినెలా ఇచ్చే రూ"2750 పింఛన్ మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఈ జనవరి నుండి 3 వేలకు పెంచిన విషయం తెలిసిందే అని ఈ నేపథ్యంలో ఈ రోజు వరకు నియోజకవర్గ వ్యాప్తంగా వారోత్సవాలు నిర్వహిస్తామని అన్నారు. రాష్ట్రం చికటిమయంగా మారినవేళ పేదల జీవితాల్లో వెలుగులు నింపేందుకు సుదీర్ఘ పాదయాత్ర చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ చిత్తశుద్ధితో పనిచేస్తున్నారని అన్నారు. ఎన్ని కష్టాలువచ్చిన, ప్రతిపక్షాల కుయుక్తులు ఎదురైనా చెక్కుచెదరని ఆత్మవిశ్వాసంతో ప్రజల కోసమే పాటుపడిన ఘనత శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి కి దక్కుతుందని, ఆదర్శవంతమైన పాలనకే తిరిగి మళ్లీ వైయస్సార్సీపీకి పట్టం కడుతుందని అన్నారు... సంక్షేమాన్ని ప్రతిగడప కు చేర్చిన జగనన్న పేద ప్రజల గుండెల్లో సుస్థిర స్థానాన్ని సంపాదించుకున్నారని రానున్న ఎన్నికల్లో ఆయనే తమ బలమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కుక్కునూరు సర్పంచ్ రావు మీనా వినోద్,వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ కుచ్చర్లపాటి నరసింహరాజు,ఎంపీపీ చేబ్రోలు గీతావాణి, జడ్పీటీసీ కుంజా నాగేశ్వరరావు, వైస్ ఎంపీపీలు తాండ్ర రాజేష్,గాడిద రామచంద్రం, %య% మార్కెట్ కమిటీ డైరెక్టర్లు. గంగుల రమణారెడ్డి,మాదిరాజు వెంకన్నబాబు, జెసియస్ మండల కన్వీనర్ ఆవుల బాల కృష్ణారెడ్డి, గాండ్ల తెలికల డైరెక్టర్ సర్వా శ్రీదేవి,సీనియర్ నాయకులు కోటగిరి నళినీ ప్రవర్,రావు వినోద్, పరవ రామిరెడ్డి , సర్వా శ్రీహరి, రాయి సత్యనారాయణ,పొలగాని వెంకట్రావు, ఆచంట మాధవరావు,వెళ్ళంకి లక్ష్మణరావు, నకిరికంటి నరసింహారావు, చేకూరి సూర్యనారాయణ రాజు,, బట్టు వీరబాబు, బట్టు రమేశ్ చిలకాల కృష్ణ , అమరవరపు శ్రీనివాసరావు, గుమ్మాల సత్యం, గుమ్మాల అచ్చయ్య , పగిళ్ల అల్లేశ్, యువజన నాయకుడు రాయి రవీంద్ర, సోషల్ మీడియా కన్వీనర్ మల్లెల చంటి గాడిద రాంబాబు నాయుడు,ఎంపీటీసీలు, జేసియస్ కన్వినర్స్, గ్రామా, సచివాలయ కన్వినర్స్, సర్పంచులు, వార్డు మెంబర్లు, గృహసారథులు, వాలంటీర్స్, వివిధ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## రిపబ్లిక్ డే పెరేడ్‌కు ఎంపికైన శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల విద్యార్థి



**భీమడోలు,మేజర్ న్యూస్:** భీమడోలు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో డిగ్రీ తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థి దుద్దుపూడి సాయికిరణ్ 2024 సంవత్సరపు గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో నిర్వహించే పరేడ్ కార్యక్రమంలో పాల్గొనే అర్హత సాధించారని ప్రిన్సిపాల్ బి రవికుమార్, ఎన్సిసి అధికారి కె. శివశంకర్ తెలిపారు. సాయికిరణ్ ఆంధ్రా బెటాలియన్ ఎన్సిసి యూనిట్ తరపున భీమడోలు కళాశాల క్యాడెట్‌గా చేరారు. కళాశాలకు చెందిన ఎన్సిసి అధికారి కె.శివశంకర్ ద్వారా శిక్షణ పొందారు. అంతకుముందు ఇదే కళా శాలకు చెందిన బి నవీన్ సాయి 2017 సంవత్సరము రిపబ్లిక్ డే పరే డ్లో ఎన్సిసి క్యాడెట్‌గా పాల్గొన్నారు. రిపబ్లిక్ డే పెరేడ్ కు ఎంపికైన సాయికిరణ్‌ను ప్రిన్సిపాల్‌తో పాటు ఎన్సిసి విభాగం అధికారి. కళాశా లకు చెందిన అధ్యాపక, అధ్యాపకేతల సిబ్బంది అభినందించారు.

**పాస్ పోర్ట్ పోయినది**

పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లు మండలం చందపర్రు గ్రామానికి చెందిన యండాపు జయ శేఖర్ S/O రవికుమార్‌తెలియజేయునది ఏమనగా ది 26 -12-2023 వ తేదీన ח1722330 నెంబర్ గల నా పాస్ పోర్ట్ జిరాక్స్ తీయించుకునేందుకు చందపర్రునుండి దిగమర్రు మోటార్ బైక్‌పై వెళుతూఉండగా బ్యాగుతో పాటు పడిపోయినది.దొరికినవారు అందజేయవలసిందిగా కోరుతున్నాను.

ధన్యవాదములు

ఇట్లు

యండాపు జయ శేఖర్

సెల్ నంబర్ : 7013640992

## జడ్పీహెచ్ఎస్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు




**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం సంక్రాంతి సంబరాలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప్ అప్పారావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ సంక్రాంతి పండుగ అనేది ఉభయ రాష్ట్రాల్లో తెలుగు ప్రజలు అతి ఘనంగా జరుపుకునే పండుగని అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ గోళ్ళ అనూషఇస్సాకు, జడ్పీసీ పిన్ని బోయిన వీరబాబు, వైసీపీ మండల కన్వీనర్ పల్లగాని నరసింహారావు, వైసిపి జిల్లా కార్యదర్శి మచ్చ హరిబాబు, కలటూరు గ్రామ సర్పంచ్ రాఘవరపు సురేష్, సగూరు గ్రామ సర్పంచ్ కె వి ఎస్ ఎస్ దిలీప్ కుమార్, పలువురు ఎంపీటీసీ సభ్యులు గ్రామ సర్పంచులు, పాఠశాల ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు విద్యార్థులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆలయ అభివృద్ధి పనులకు ఎంపి వంగా గీత శంకుస్థాపన



**యలమంచిలి, మేజర్ న్యూస్:** యలమంచిలి మండలం ఖాజా గ్రామంలో వేంచేసియున్న శ్రీ నరేంద్ర స్వామి, శ్రీ వేణుగోపాల స్వామి వార్ల, దేవస్థానమునందు ముఖ మండపము నిర్మాణ ఆలయ అభివృద్ధి పనులను ప్రారంభించిన కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీత, ఈ కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు, మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఎడ్ల తాతాజీ, శ్రీ క్షీరా రామలింగేశ్వర స్వామి వారి దేవస్థానం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు ఎలమంచిలి మండలం ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పాలకొల్లు శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ జోగి వెంకటేశ్వరరావు, వైసీపీ సీనియర్ నాయకులు ఎల్లప్పకుర్రు వర్మ తదితరులు పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి గ్లోబల్ ఆర్గనైజేషన్ వితరణ

**వంట పాత్రలు పంపిణీ చేసిన చైర్మన్ చెన్న జనార్దన్ రావు**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం పుల్లాయిగూడెం గ్రామంలో ఇటీవల అగ్ని ప్రమాదంలో సర్వం కోల్పోయి కట్టు బట్టలతో బయటపడిన ఒక కుటుంబాన్ని గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ ఆదుకుంది. ట్రస్టు తరఫున ఆ కుటుంబానికి అవసరమైన వంట పాత్రలను, బియ్యం నిల్వ చేసుకునే స్టీలు డబ్బాను అందజేసి ఈ సంస్థ తన ఉదారతను చాటుకుంది. పుల్లాయిగూడెం గ్రామానికి చెందిన వృద్ధ దంపతులు పెదమర్తి ముసలయ్య, మరియమ్మలు నివసిస్తున్న ఇల్లు ఇటీవల అగ్ని ప్రమాదానికి గురైంది. ఈ ప్రమాదంలో వారు సర్వస్వం కోల్పోయి కట్టు బట్టలతో బయటపడ్డారు. ఈ కుటుంబానికి గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ తరపున అవసరమైన వంట పాత్రలను సోమవారం అందజేశారు. ట్రస్ట్ చైర్మన్, విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానం ట్రస్ట్ బోర్డు ప్రత్యేక ఆహ్వానితులు చెన్న జనార్దన్ రావు, ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్, మండల వైకాపా ప్రెసిడెంట్, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ జడ్డు హరిబాబు, గ్రామ సర్పంచ్ చీకట్ల పుష్ప లక్ష్మీ కుమారి, మల్లేశ్వరరావు, ఎంపీటీసీ మార్లపూడి సుబ్బారావు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్లోబల్ సపోర్ట్ ఆర్గనైజేషన్ చైర్మన్ చెన్న జనార్దన్ రావు మాట్లాడుతూ తమ చిన్న కుమార్తె చెన్న త్రికళ ఆపన్నులను ఆదుకునేందుకు ఈ సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు. అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన ఈ కుటుంబాన్ని ఆదుకునేందుకు మరింత మంది ముందుకు రావాలని ఆయన కోరారు. ఎఎంసి చైర్మన్ ముప్పిడి సంపత్ కుమార్ మాట్లాడుతూ ఈ కుటుంబానికి ప్రభుత్వం తరఫున పక్కా ఇల్లు నిర్మించేందుకు డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ దృష్టికి తీసుకు వెళ్ళామన్నారు. ప్రభుత్వం తరఫున కూడా ఆదుకోవడం జరుగుతుందన్నారు. సహకారం అందించినందుకు గ్రామ సర్పంచ్, ఎంపీటీసీలు ధన్యవాదాలు తెలియజేశారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణకు సన్నాహక సమావేశం



నర్సాపురం, మేజర్ న్యూస్ :ఈనెల 19వ తేదీన విజయవాడలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న125 అడుగుల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి స్మృతి వనం, అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనేందుకు సన్నాహక సమావేశం నిర్వహించారు. సోమవారం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నరసాపురం నియోజకవర్గం ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ నాయకులు,ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల జోనల్ ఇంచార్జ్ గుల్ల ఏడుకొండలు పాల్గొన్నారు. జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు కొల్లాబత్తుల రవికుమార్, జాన్ కెనడి, వంగలపూడి జకరయ్య, తదితరులు పాల్గొని మాట్లాడారు.

## వివక్షతలేని సమన్యాయ పాలన ఇచ్చినదే వైసిపి

**- ఎమ్మెల్యే డిఎన్ఆర్ ,ఎమ్మెల్సీ జెవిఆర్**




**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** వివక్షతలేని సమన్యాయ పాలన అందిస్తున్న ఘనత వైసిపిదేనని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు , ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ పేర్కొన్నారు. ముదినేపల్లి మండలం వడాలి గ్రామములో గ్రామ సచివాలయం రూ 43.60 లక్షలు , ఆర్బికె కేంద్రం రూ 23.94 లక్షలు , సిసి రోడ్లు , డ్రైనేజీలు రూ 15 లక్షలతో నిర్మించిన వాటిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మరీదు దుర్గశ్రీ అధ్యక్షతన జరిగిన సభలో వారు మాట్లాడుతూ గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యాన్ని ముందుకు తెచ్చి సచివాలయాలను పట్టుకొమ్మలుగా తీర్చిదిద్ది అర్హులైన ప్రతి వారికి సంక్షేమ ఫలాలు అందించడం జరుగుతు ఒదన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ , జడ్పిటిసి ఈడే వెంకటేశ్వరమ్మ, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య , రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి ,వైఫ్ ఎంపీపీ రాచూరి రాధ, ఎంపీటీసీ పల్లి శ్రీదేవి, నాయకులు కోమటి విష్ణువర్ధన్ , మోట్రు ఏసుబాబు, సాక్షి సాయి , మరీదు నాగయ్య , మద్రివాడ సుబ్బలక్ష్మివీరారెడ్డి , మద్రివాడ సుధాకర్ రెడ్డి ,మరీదు హనుమంతు, తదితర నాయకులు పాల్గొన్నారు.

## వైయస్ పాలెం హైస్కూల్లో సంక్రాంతి సంబరాలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని య ర్రం శెట్టి పాలెం పంచాయతీ జిల్లా పరిషత్ హై స్కూల్లో సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా సర్పంచ్ య ర్రం శెట్టి నాగ ముత్యమాంబ పాల్గొన్నారు. ఈ వేడుకల్లో ముగ్గులు పోటీలు, కోలాటం,భోగి మంటలు,వివిధ క్రీడలు నిర్వహించారు. గెలుపొందిన వారికి సర్పంచ్ నాగ ముత్యమాంబ బహుమతులు అందజేశారు. సోమవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ యర్రంశెట్టి బాబులు,హెడ్ మాస్టర్ కొలపర్తి శ్రీనివాస్,సుబ్బారావు, సెక్రటరీ వైవి సత్యనారాయణ,కే రఘురాం,హైస్కూల్ ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## కోలాటం వంటి కళలను ప్రోత్సహించాలి తపన ఫౌండేషన్



**చింతలపూడి, మేజర్ న్యూస్ :** కోలాటం వంటి కళలను ప్రోత్సహించాలని తపన ఫౌండేషన్ ప్రతినిధి రఘు అన్నారు. మండలంలోని ప్రగడవరం గ్రామంలో శ్రీ విష్ణు శ్రీ స్కూల్ ప్రాంగణంలో గత 60 రోజులుగా రేచర్ల కోలాటం గురువు సిరికొండ సుబ్బారావు ఆధ్వర్యంలో కోలాటం నేర్చుకున్న శ్రీ రాధాకృష్ణ కోలాటం బృందం వారి గజ్జ పూజ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా తపన ఫౌండేషన్ ప్రతినిధి రఘు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పదివేల మంది కోలాటం కళాకారులను తయారు చేయాలనే ధ్యేయంతో తపన ఫౌండేషన్ పని చేస్తుందన్నారు. రాధాకృష్ణ కోలాట బృందంలో సభ్యులు చాలా ఉత్సాహంతో కోలాట ప్రదర్శన అబ్బురపరిచే విధంగా ఉందన్నారు. ఫౌండేషన్ తరపున కొత్తగా కోలాటం నేర్చుకున్న కళాకారులకు గజ్జలకు దుస్తులకు సహాయం అందజేయడం జరుగుతుందన్నారు. కోలాటం గురువు సిరికొండ సుబ్బారావు, వాయిద్య కళాకారులు హనుమంతరావు, ప్రసాదులను శాలువాతో సత్కరించి తపన ఫౌండేషన్ వారి జ్ఞాపిక గోడ గడియారం అందజేయడం జరిగింది. అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొని కోలాట కార్యక్రమాన్ని వీక్షించారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం అధ్యక్షులు కాట్ర బాలు యాదవ్, కొమ్మసాని ప్రసాదరెడ్డి, చివట ఆంజనేయులు, రవి, వీరమల్ల మధు తదితరులు పాల్గొన్నారు.

## శ్మశానవాటిక స్థలానికి రక్షణ కల్పించండి



**ఏలూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** స్థానిక నగరపాలకసంస్థ 14వ డివిజన్ పరిధిలోని పోణింగి ప్రాంతం నందు సర్వే నెంబర్ 140-3లో 2.74 ఎకరం స్థలం స్మశాన వాటికగా ఉందని, అయితే సదరు స్థలాన్ని కొంతమంది కబ్జా చేసేందుకు ప్రయత్నిస్తున్నారని ఏలూరు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంచన రామకృష్ణ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగిన జగనన్నకు చెబుతాం కార్యక్రమంలో ఆయన అధికారులకు ఫిర్యాదు చేశారు. స్మశాన వాటిక స్థలానికి వెంటనే రక్షణ గోడ నిర్మించి, సదర స్థలం కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను కోరారు. కంచన రామకృష్ణ ఫిర్యాదును పరిశీలించిన స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జి వివి. సత్యనారాయణ తక్షణమే స్మశాన వాటిక స్థలని పరిశీలించి కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు. అక్కడ ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ఏర్పాట్లను చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ ను ఆదేశించారు.

## ప్రభుత్వ నిబంధనలు పాటించరా?

**ప్రభుత్వ అనుమతులు లేని ప్రవేట్ విద్యాసంస్థలు పట్టించుకోని అధికారులు**




**ఏలూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్:**ఏలూరు పరిసర ప్రాంతంలో పలు ప్రవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ అనుమతి తీసుకోకుండానే అధికారులకు మామూలు ఇచ్చుకుంటూ కాలం గడుపుతున్నారు. వివరాల్లోకి వెళ్తే ఏలూరు ప్రాంతంలో ఉన్న స్థానిక ఆర్ఆర్ పేటలోని డిమార్ట్ ఎదురు రోడ్ లో గల లిటిల్ వరల్డ్ ప్రైమరీ విద్యాసంస్థకు నిబంధనలు ప్రకారం అనుమతులు ఉన్నాయా ఉంటే ఆ విద్య సంస్థ రికగ్నైజ్ నంబర్ను ప్రచారించే ప్రతి చోటా పొందుపరిచి ఉండాలి.

అసలు ప్రభుత్వ అనుమతులు ఉన్నాయా లేవా అనే సమాచారాన్ని ఏలూరు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో అడగగా లిటిల్ వరల్డ్ విద్యాసంస్థకు సంబంధించి మా దగ్గర ఎటువంటి సమాచారం లేదనే చెప్పడంతో కొన్ని సంవత్సరాలుగా ఈ విద్యాసంస్థ అనుమతులు తీసుకోకుండానే పాఠశాలను కొనసాగిస్తుందా లేక ఉన్నత అధికారులకు తెలియకుండా కింద స్థాయి అధికారులు కాసుల మత్తులో మునిగి తేలుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే ఏలూరు పరిసర ప్రాంతాల్లో అనుమతులు లేని ప్రైవేట్ విద్యాసంస్థలు పదుల సంఖ్యలో ఉన్నాయి.

ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఉన్న పలు ప్రైవేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రవేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకుంటారా? లేక మామూలు మత్తులోనే అధికారులు మునిగి తేలుతారా? అనేది తేలాల్సి ఉంది.

## నాణ్యతతో జగనన్నకు చెబుదాం అర్జీల పరిష్కారం

**374 అర్జీలు స్వీకరణ**
**జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్**



**ఏలూరు,మేజర్ న్యూస్:** జగనన్నకు చెబుదాం - స్పందన అర్జీలను అర్జీదారులు సంతృప్తి చెందే స్థాయిలో నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశపు మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక "జగనన్నకు చెబుదాం-స్పందన" కార్యక్రమంలో ప్రజల నుంచి వచ్చిన వినతులను జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ స్వీకరించారు. కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి, డి ఆర్ ఓ యం.వేంకటేశ్వర్లు, ఆర్డివో ఎన్ ఎస్ కె ఖజావలి, డిఆర్ డిఎ పిడి ఆర్.విజయరాజు,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జివివి సత్యనారాయణ కూడా అర్జీదారుల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా వివిధ సమస్యల పరిష్కారం కోసం 374 అర్జీలు అందాయన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ జగనన్నకు చెబుదాం - స్పందనలో స్వీకరించిన అర్జీల పరిష్కారం పై తీసుకున్న చర్యలు అర్జీదారులలో సంతృప్తి స్థాయి పెరిగేలా ఉండాలన్నారు. నిర్ణీత గడువులోపు అర్జీలను తప్పనిసరిగా పరిష్కరించడానికి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ దరఖాస్తులు బియాండ్ ఎస్-ఎల్ఏ లోకి వెళ్లకుండా చూసుకోవాలన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ ఈనెల 10వ తేదీ నుంచి మండలస్థాయిలో ఆడుదాం-ఆంధ్ర పోటీలకు అన్ని ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జగనన్నకు చెబుదాం-స్పందనలో అందిన ప్రతి అర్జీ పరిష్కారంలో జవాబుదారీతనం కలబడాలన్నారు. అర్జీల పరిష్కారంలో వేగంతోపాటు నాణ్యత ఉండాలన్నారు.

**అందిన అర్జీలలో కొన్ని..** ఏలూరు మండలం తిమ్మవారిగూడెంకు చెందిన జీవరాజు తమ ఇంటికి వెళ్లే మార్గంలో అడ్డంగా నిర్మించిన ప్రహరీగోడ మరియు అడ్డంగా వేయించిన కరెంట్ స్థంభం తొలగించాలని అర్జీ అందజేశారు. దొరమామిడి గ్రామానికి చెందిన సూర్యనారాయణ తన భూమిని దౌర్జన్యంగా సాగుచేసుకోకుండా ఆపుచేశారని వ్యవసాయ సీజన్ అయిపోయింది కాబట్టి అతనిపై చర్యలు తీసుకొని తనకు నష్టపరిహారం ఇప్పించవలసిందిగా అర్జీ అందజేశారు. భీమడోలుకు చెందిన జాన్సన్ యంపిటిసిగా తమ పేరును ఉన్నతపాఠశాల తరగతి గదుల ప్రారంభ శిలాఫలకంలో తనపేరు తొలగించారని వారిపై చర్యలు తీసుకోమని అర్జీ అందజేశారు. టి. నర్సాపురం మండలం మధ్యాహ్నపువారిగూడెం కు చెందిన హనుమంతరావునాయుడు తమకు బొర్రంపాలెం గ్రామంలో వున్న తమ భూమికి మండల సర్వేయర్ ద్వారా కొలతలు వేయించగా భూమి తక్కువగా చూపించినారు. కావున మండల సర్వే సరిగా చేయనందున జిల్లా సర్వేయర్ ద్వారా సర్వే చేయించి తమకు న్యాయం చేయుమని అర్జీ అందజేశారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు...




**పాలకొల్లు,మేజర్ న్యూస:**పట్టణ పరిధిలో గల జివిఎస్‌విఆర్‌యం మున్సిపల్ ప్రాథమిక పాఠశాల యందు పిఎం సి ఆధ్వర్యంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రును. విద్యార్థులను ద్వేషించి మాట్లాడుతూ తెలుగింటిలోగుల్లో జరిగే అచ్చమైన తెలుగు పండగ సంక్రాంతి అని. పండగ యొక్క విశిష్టతను విద్యార్థులు తెలియజేశారు. విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా వివిధ రకాల దుస్తులతో ఆకట్టుకున్నారు. వారసత్వ ప్రతికులైన లంగా ఓనిలు. పట్టుచీరలతో. తెలుగింటి రంగవల్లికలను రమ్యంగా గీసే చూపురులకు లకు ఆకట్టుకున్నారు. హరిదాసు వేషధారణలో ఆకర్షనీయంగా నిలిచారని. భోగి మంటలు ఏర్పాటు చేసే దానిలో ఆవు పిడకలు వేసి పకృతి సమతుల్యాన్ని కాపాడాలని సందేశాన్ని తెలుసుకున్నారు. విద్యార్థులు సాంప్రదాయ నృత్యలు చేశారు..

ముగ్గుల పోటీలో విజేతలైన విద్యార్థిని విద్యార్థులకు ఎన్‌వివి శ్రీనివాస్ పాలకొల్లు ఖజానా అధికారి సమకూర్చిన విద్యా సామాగ్రిని పంపిణీ చేయడమైనది.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు చంద్రకళ. శశికళ. భవాని దుర్గ త్రిమూర్తులు. పేరెంట్స్ కరణం వెంకటలక్ష్మి. సాయమ్మ.లక్ష్మి. తదితరులు పాల్గొన్నారు

### భీమడోలు కేంద్రంగా డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉచిత శిక్షణ శిబిరం

**భీమడోలు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో భీమడోలు కేంద్రంగా డొమెస్టిక్ డేటా ఎంట్రీ ఆపరేటర్ ఉచిత శిక్షణా శిబిరాన్ని నిర్వహించనున్నట్లు ఆ సంస్థ జిల్లా మేనేజర్ జి .సుధాకర్ తెలిపారు. 2023- 24 ఆర్థిక సంవత్సరానికి గాను నిర్వహించే శిబిరంలో. 30 మంది నిరుద్యోగ యువతకు మాత్రమే. అవకాశం ఉంటుందన్నారు. . ఆసక్తిగల నిరుద్యోగ యువత స్కిల్ హబ్ సమన్వయకర్త కె. సురేష్ బాబుకు పూర్తి చేసిన దరఖాస్తులను ఈనెల 13వ తేదీలోగా సమర్పించవలసి ఉంటుందన్నారు. ఇతర వివరాలకు 81848 87146 ఫోన్ నెంబర్ తో సంప్రదించాలని సూచించారు. 18 -35 సంవత్సరాల మధ్య వయష్కులైన దరఖాస్తుదారులు రెండు పాస్ పోర్ట్ సైజు ఫోటోలు తో పాటు తమ విద్యార్హత లు,ఆధార్ జిరాక్స్ కాపీలను దరఖాస్తు తో జతపర్చాలన్నారు.

## అన్ని వ్యవస్థలను నాశనం చేసిన జగన్

**ఏలూరు టిడిపి ఇన్చార్జి బడేటి చంటి ధ్వజం**



**ఏలూరు, మేజర్ న్యూస్:** ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన సైకో సీఎం జగన్ రాష్ట్రంలోని అన్ని వ్యవస్థలను నాశనం చేశారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి మండిపడ్డారు. ఏలూరు 12వ డివిజన్ పెద్ద జెండా చెట్టు దగ్గర నుండి సోమవారం ప్రారంభమైన ప్రజా సంకల్ప యాత్రలో పాల్గొన్న బడేటి చంటికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమ సమస్యలను ఆయనకు వివరించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ మరికొద్దిరోజుల్లోనే టీడీపీ,జనసేన కూటమి ప్రభుత్వం వస్తుందని, అందరి కష్టాలు తీరుతాయని ఈ సందర్భంగా ప్రజలకు భరోసా ఇచ్చారు. అనంతరం మినీ మేనిఫెస్టోలో పొందుపరిచిన పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ సంక్షేమ పథకాల పేరుతో ప్రజల ఖాతాల్లో జమ చేస్తోన్న నగదుకు రెండింతలు వైసీపీ ప్రభుత్వం వసూలు చేస్తోందని, దీనికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. పన్నులు బాబోయ్ అంటూ ప్రజలు బెంభేలెత్తిపోతున్నారన్నారు. ఏలూరు నగరంలో గడచిన నాలుగున్నరేళ్ళలో అభివృద్ధి అటకెక్కిందని ఎద్దేవా చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఎమ్మెల్యే ఆళ్ళ నాని హడావిడిగా శంకుస్థాపనలు చేస్తూ ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని ఆయన విమర్శించారు. నాలుగున్నరేళ్ళుగా అభివృద్ధి పనులు చేపట్టని ఎమ్మెల్యే ఇప్పుడు హడావిడిగా రోడ్లు, డ్రైన్లు, పార్కులు అంటూ శంకుస్థాపనలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్, మాజీ డిప్యూటీ మేయర్ చోడే వెంకటరత్నం, డివిజన్ ఇంచార్జ్ తవ్వా అరుణకుమారి, కరణం గణేష్, షేక్ జావేద్, మారగాని కిరణ్, మహమ్మద్ జానీ తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ చోడే వెంకటరత్నం,డివిజన్ ఇంచార్జ్ తవ్వా అరుణకుమారి, కరణం గణేష్, షేక్ జావేద్, మరగాని కిరణ్,మహమ్మద్ జానీ మరియు టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంగన్వాడీలకు టిడిపి మద్దతు



**కుకునూరు. మేజర్‌న్యూస్:** అంగన్వాడీలపై ఎస్మా చట్టాన్ని ప్రయోగించి,సమస్యలు పరిష్కరించకుండా నిరుకార్చడం సరైన పద్ధతి కాదని టీడీపీ మండల అధ్యక్షులు ములిశెట్టి నాగేశ్వరరావు, జనసేన మండల అధ్యక్షులు ములిశెట్టి యుగంధర్ అన్నారు. అంగన్వాడీ సమ్మె 28వ రోజు సందర్భంగా ఎస్మా చట్టానికి వ్యతిరేకంగా, అంగన్వాడీలకు మద్దతుగా టీడీపీ,జనసేన, సీపీఎం, సీపీఐ మరియు జాతీయ మానవ హక్కుల సంఘం నాయకులు మద్దతు నిచ్చారు.

ఈ సందర్భంగా నాగేశ్వరరావు, యుగంధర్ మాట్లాడుతూ...అంగన్వాడీలు ఇప్పటివరకు శాంతియుతంగా పోరాటం చేస్తున్నారని అటువంటి వారిపై నిర్బంధాలు, అరెస్టులు చేస్తూ ఎస్మా ప్రయోగించడం దుర్మార్గం అని వెంటనే ఎస్మా చట్టాన్ని ఉపసంహరణ చేసుకోవాలని అన్నారు.. ఈ కార్యక్రమంలో ,సిఐటియు మండల కార్యదర్శి యర్నం సాయికిరణ్,జనసేన మండల కార్యదర్శి మోదంపరుపు వెంకన్నబాబు,సీపీఎం మండల కార్యదర్శి యర్రంశెట్టి నాగేంద్రరావు, సీపీఐ మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి,కుక్కునూరు టీడీపీ సీనియర్ నాయకులు కోటగిరి సత్యనారాయణ, మురళి,మానవ హక్కుల సంఘం నాయకులు గుజ్జల వేణుగోపాల్ రెడ్డి,మరియు అంగన్వాడీలు సుజాత,రమణ,కస్తూరి,పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## బాలుర వసతి గృహాన్ని సందర్శించిన న్యాయ సేవాధికారి



**ఏలూరు,మేజర్ న్యూస్:** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె రత్నప్రసాద్ శనివారపేటలోని ప్రభుత్వ బాలుర వసతి గృహాన్ని సందర్శించారు. వసతి గృహంలోని బాలురకు అందించే సౌకర్యాల పైన వివరణ అడిగి తెలుసుకున్నారు, పరిసరాల శుభ్రత, ఆహార నాణ్యత, విద్యా బోధన మొదలైన అంశాలపై వసతిగృహములోని బాలురలను వ్యక్తిగతంగా అడిగి తెలుసుకున్నారు. తదనంతరం సిబ్బందితో పాటు మాట్లాడుతూ పరిసరాలు మరింత శుభ్రంగా ఉండాలని అలాగే ఆహార పదార్థాల నాణ్యతలో రాజీ పడవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో వసతి గృహం సూపరింటెండెంట్ మురళీధర్ పాల్గొన్నారు.

## భీమడోలులో సిఐటియు అక్షరాల ఆకారంతో మానవహారంగా ఏర్పడిన అంగన్వాడీలు



భీమడోలు,మేజర్న్యూస్ : భీమడోలు కేంద్రంగా అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె సోమవారంతో 28వ రోజుకు చేరింది. నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్న అంగన్వాడీల శిబిరం వద్దకు. వచ్చిన భీమడోలు సిడిపిఓ. పద్మావతి . అంగన్వాడీలు సమ్మె విరమించి విధుల్లో చేరకుంటే ప్రభుత్వం తీసుకునే నిర్ణయాలకు బాధ్యత వహించవలసి వస్తుందని బెదిరించినప్పటికీ, అంగన్వాడీలు వాటిని లెక్క చేయలేదు. తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు దీక్ష,ను కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఇదే క్రమంలో తమకు అండగా నిలిచిన సిఐటియుకు కృతజ్ఞతలు తెలిపేందుకు అంగన్వాడీలు ఎరుపు రంగు దుస్తుల గురించి సిఐటియు అక్షరాల ఆకారంతో మానవహారంగా ఏర్పడ్డారు. ఇదే క్రమంలో రోడ్లపై ఆగిన బస్సులు వద్దకు వెళ్ళారు. రోడ్డుపై ప్రయాణించే వారికి సైతం తాము పడుతున్న ఇబ్బందులను వివరించారు. విరాళాలను అభ్యర్థించారు. కార్యక్రమానికి యూనియన్ నాయకులు స్వర్ణ కుమారి, చల్లామణి, రాజామణి నాయకత్వం వహించారు.

## భీమడోలు మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర పోటీలు

భీమడోలు,మేజర్ న్యూస్ : భీమడోలు మండల స్థాయిలో ఆడుదాం ఆంధ్ర పోటీలు ఈనెల 10వ తేదీ నుంచి ప్రారంభం కానున్నాయని మండల పరిషత్ అభివృద్ధి అధికారి సిహెచ్ పద్మావతి దేవి తెలిపారు. సదరు పోటీల నిర్వహణకు ఎంపిక చేసిన క్రీడా మైదానాల సంఖ్యను రెండు కు పరిమితం చేసినట్లు చెప్పారు. దీనిలో భాగంగా భీమడోలు కేంద్రంలో క్రికెట్ పోటీలు 10 ,11 ,12 వ తేదీల్లో , వాలీబాల్ పోటీలు 16 ,17 వ తేదీల్లో ,కబడ్డీ పోటీలు 18వ తేదీన, బాల్ బ్యాడ్మింటన్ పోటీలు 20వ తేదీన నిర్వహిస్తామన్నారు గుండుగొలను కేంద్రంలో 19వ తేదీన ఖో ఖో పోటీలను నిర్వహిస్తామని తెలియజేశారు. ఏమైనా అనుకోని అవంతరాలు ఏర్పడితే వాయిదా పడిన పోటీలను ఈనెల 21 ,22, 23వ తేదీల్లో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. మండల స్థాయి పోటీల్లో మొత్తంగా 107 జట్లు పాల్గొంటాయన్నారు. క్రికెట్ పోటీల్లో 17 పురుషులు, ఐదు మహిళల జట్లు , వాలీబాల్ పోటీల్లో 16 పురుషులు మూడు మహిళల జట్లు, కబడ్డీ పోటీల్లో 16 పురుషులు మూడు మహిళల జట్లు, ఖో ఖో పోటీల్లో ఏడు పురుషులు పది మహిళల జట్లు, బాల్ బ్యాట్మింటన్ పోటీల్లో 16 పురుషులు 15 మహిళల జట్లు పాల్గొంటారని తెలిపారు.

# పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలి

**- ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు జిల్లా**



**ఏలూరు,మేజర్ న్యూస్:**వృద్ధులు, వికలాంగులు, వితంతువులు ,చేనేత, గీత ,మత్స్య, ఒంటరి మహిళలు, కళాకారులు, తదితర పెన్షన్ దారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు ఏరియా కార్యదర్శి ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి ఏలూరు జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ గారికి వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య జిల్లా కార్యదర్శి మన్నవ యామిని మాట్లాడుతూ వయోవృద్ధులు తమ యావత్ జీవితాన్ని కుటుంబం కోసం, సంపద కోసం ,సమాజ అభివృద్ధి కోసం, అంతిమంగా దేశ ప్రయోజనాలు కోసం తమ శక్తి సామర్థ్యాలను ధారపోసి అలసిపోయి ఉంటారన్న సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం మూడు దశాబ్దాల క్రితమే పెన్షన్ స్కీమ్ ప్రారంభించిందని ఆమె తెలిపారు. ఈ క్రమంలో ఎంపికైన పెన్షన్ దారులు పలు సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని, రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పెన్షన్ దారుల సమస్యలు పరిష్కరించాలని ఆమె డిమాండ్ చేశారు. కాలానుగుణంగా నిత్యవసర వస్తువులు, వైద్యం మందులు ,తదితరాల ధరలు అపరిమితముగా పెరుగుతున్న క్రమంలో జీవన వ్యయానికి తగు విధముగా అన్ని రకాల పెన్షన్లు పెంచాలని ఆమె కోరారు. వృద్ధులు, వితంతువుల, చేనేత ,గీత ,మత్స్య ఒంటరి మహిళ ,కళాకారుల, తదితర పెన్షన్ నెలకు రు 3000 నుండి 6000 రూపాయలకు పెంచాలని, విభిన్న ప్రతిభావంతులు, లేక వికలాంగుల పెన్షన్ నెలకు 3000 రూపాయలు నుండి 7000 రూపాయలకు పెంచాలని, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో అన్ని సదుపాయాలతో కూడిన వృద్ధాశ్రమం ఏర్పాటు చేయాలని, అదేవిధంగా అర్హత కలిగి భార్యాభర్తలు ఇరువురు జీవించి ఉంటే ఇరువురికి పెన్షన్ సదుపాయం కల్పించాలని, 50 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి పెన్షన్ సదుపాయం కల్పించాలని, పెన్షన్ పొందుతున్న వారికి రూ 500 రూపాయలకే గ్యాస్ కనెక్షన్ ఇవ్వాలని, అదేవిధంగా రైల్లోనూ బస్సుల్లోనూ ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని అందుకు తగిన పాసులు ఇవ్వాలని, 2007 చట్టం ప్రకారం తల్లిదండ్రుల పోషణ మరియు వృద్ధుల సంరక్షణ చట్టాన్ని సక్రమంగా అమలు చేసి తగు రక్షణ కల్పించాలని, ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏలూరు నగర అధ్యక్షురాలు కొండేటి బేబీ,కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిరా, మా ఊరి విజయ ,గొర్లి స్వాతి ,ఉప్పులూరి లక్ష్మి, ఉప్పులూరి భవాని ,సుధారాణి , కొండేటి మేరీ తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు శ్రీ నేస్తం సేవా సమితి సహకారం



**మొగల్తూరు,మేజర్న్యూస్ :**మండలంలోని పిప్పళ్ళ వారితోటకు చెందిన వాసర్ల దిలీప్ కుమార్ ప్రమాదవసాత్తు చెట్టు పై నుండి పడిపోయి వెన్నుముక్క మేడ రెండు చోట్ల విరిగిపోయింది. ఇంకా బెడ్ పైనే ఉన్నారు. ఈ విషయాన్నీ శ్రీ నేస్తం సేవాసమితి గ్రూప్ సభ్యులకు తెలపగ వెంటనే స్పందించి వాసర్ల దిలీప్ కుమార్ ఆదివారం 27,000 రూపాయలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా గ్రామ సర్పంచ్ ఎలీషా, ఎంబీసీ చైర్మన్ పెంద్ర వీరన్న మొగల్తూరు మాజీజడ్పీటీసీ గుబ్బల నాగరాజు, కల్లు గీత సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బొక్కా చంటి, టీడీపీ పాల రాంబాబు,దొంగ నరేష్ వీరితోపాటు శ్రీ నేస్తం సేవాసమితి గ్రూప్ సభ్యులు దొంగ లక్ష్మి నరసింహస్వామి , గుత్తుల వాసు, బొక్కా బాలకృష్ణ,చెల్లింగి ప్రసాద్ , చెల్లుబోయిన రామకృష్ణ,పెచ్చేట్టి శ్రీను,దొంగ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

## పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు



**కైకలూరు, మేజర్ న్యూస్:** కలిదిండి మండలం ఆవకూరు,కొచ్చేర్ల గ్రామాల్లోతెలుగుదేశంపార్టీ -జనసేన పార్టీల పర్యవేక్షణలో మండల టిడిపి అధ్యక్షులు పోకల జోగిరాజు,క్లస్టర్ నరహరశెట్టి చక్ర కళాధర్ రావు ఆధ్వర్యంలో నారా చంద్రబాబు నాయుడు - కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో 2024లో " తెలుగుదేశం పార్టీ - జనసేన పార్టీ ప్రభుత్వం ఏర్పడినాక ప్రతి కుటుంబానికి వర్తించే సంక్షేమ పథకాలు "బాబుష్యూరిటీ - భవిష్యత్తు గ్యారంటీ " హామీ పత్రాలను ప్రతి ఇంటికి అందిస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు పెన్మేత్స వెంకటేశ్వరరాజు(వెంకట్ - కలిదిండి), తెలుగుయువత ప్రధాన కార్యదర్శి నున్న సుబ్రహ్మణ్యం,తెలుగుదేశం పార్టీ నాయకులు వీరాబత్తిన సుధ,గ్రామ టిడిపి అధ్యక్షులు తోట ఆంజనేయులు,బట్టు మహేష్,జనసేన నాయకులు వలవల రమేష్,కైకలూరు మండల తెలుగుమహిళా కార్యదర్శి శీలం కృష్ణవేణి,కొచ్చెర్ల గ్రామ టిడిపి అధ్యక్షులుగంగులపైడియ్య,బోయిన శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ధర్నాకు సహకరిస్తున్న చంద్రబాబుకు 2024లో ఓటమి తప్పదు

**ఏలూరు,మేజర్న్యూస్:** మున్సిపల్ కార్మికులను అంగన్వాడీలను చంద్రబాబు నాయుడు రెచ్చగొట్టి బ్లాక్మెయిల్ చేసి ధర్నాకు సహకరిస్తున్న చంద్రబాబు నాయుడు 2024లో ఓటమి తప్పదు అంగన్వాడీలు చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ధర్నా చేయటం దుర్మార్గం రాజ్యాంగ విరుద్ధం అంగన్వాడీలు చిన్నపిల్లలకు న్యూట్రిషన్ ఫుడ్,ఎగ్స్ అదే విధంగా ఎలాంటి వస్తువులను ఎంతో ప్రతిష్టాత్మంగా పంచుతున్నారని చంద్రబాబు నాయుడు ఉన్నప్పుడు జీతాలు ఎంతసిఎం వైఎస్జగన్మోహన్రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జీతాలు ఎంతఅనిప్రశ్నించుకోవాలని ఇప్పటికే ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం 11 డిమాండ్లతో కూడినవి ప్రభుత్వం ఇస్తుంటే ఎన్నికల సమయంలో చంద్రబాబు నాయుడు డైరెక్షన్లో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తున్నారని తక్షణమే సమ్మె విరమించాలని నేషనల్ దళిత జేఏసీ చైర్మన్ పెరిక ప్రసాదరావు తెలిపారు 14 సంవత్సరాలు చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు అంగన్వాడీలకు ఎందుకు జీతాలు పెంచలేదని ఎలక్షన్ టైంలో అంగన్వాడీలను మున్సిపల్ కార్మికులను రెచ్చగొట్టిరాజకీయ పాపం గడుపుకుంటున్న చంద్రబాబు నాయుడుకి ఏ రకమైన అంగన్వాడీలపై ప్రేమ లేదని తెలిపారు అసలు చంద్రబాబు నాయుడుకి అంగన్వాడీల బాధ ఏం తెలుసని అంగనవాడిల సమ్మెను నిషేధిస్తూ తెచ్చిన జీవో 2 గతంలో చంద్రబాబు నాయుడు కూడా చాలాసార్లు ఎస్మా ప్రయోగించారని ఇక లోకేష్ మాట్లాడుతూ అంగన్వాడీలు నిధులు విధులు కూడా లోకేష్కి తెలియదని కేవలం రాజకీయ ప్రాపకొండ కోసమే ఇలాంటి ధర్నాలు ఎలాంటి నీచమైన పనులుకు తెలుగుదేశం సహకరిస్తుం దని ఆంధ్రప్రదేశ్ ప్రజలందరూ గమనిస్తున్నారని పెరికే ప్రసాదరావు తెలిపారు అంగన్వాడి కార్యకర్తలు ఇలా ఎన్ని రోజులు సమ్మె చేస్తారు వీళ్లను అలాగే వదిలేయాలా వీళ్ళని అలాగే రోడ్డుమీద ఉంటారు అక్కడేమో చిన్నపిల్లలు బాలింతలు గర్భిణీలు ఇబ్బందులు పడాలా అందు గురించే ఎస్మా ప్రయోగాన్ని తెచ్చారని తక్షణమే అంగన్వాడి కార్యకర్తలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అర్థం చేసుకొని సమ్మెను విరమింప చేయాలని పెరికే వరప్రసాదరావు పిలుపునిచ్చారు

## దివ్యాంగుల సంక్రాంతి పోటీల విజేతలకు డైమండ్స్ లయన్స్ బహుమతి ప్రదానం

**లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు జోన్ చైర్ పర్సన్**



**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:**ప్రత్యేక ప్రతిభావంతులు దివ్యాంగులకు స్థానిక భవిత కేంద్రంలో ఏర్పాటు చేసిన లయన్స్ సంక్రాంతి సంబరాలు పోటీలు లో విజేతలకు తాడేపల్లిగూడెం డైమండ్స్. కైండ్ నెస్. లయన్స్ క్లబ్ తరుపున అమ్రాన్ లంకా శ్రీనివాస్.. స్కై డె%శీ%టల్స్ అధినేత డాకెఇ కమల సౌజన్యంతో బహుమతు లు అందచేశారు. ప్రధానోపాధ్యాయులుబి. జ్యోతి న్యాయ నిర్ణత గా వ్యవహారి%శీ% చారు. క్లబ్ అధ్యక్షులు కొప్పిశెట్టి రమణయ్య అధ్యక్షతన జరిగింది ముఖ్య అతిధిగా జోన్ చైర్మన్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు విచ్చేసారుమన సంస్కృతి సంప్రదాయం భావితరాలకు తెలియచేస్తూ. పిల్లలలో ఉన్న శ్రీజనా త్మక కళను వెలికి తీయడంఅభినంద నీయం అన్నారు స్కూల్ ఉపాధ్యాయులు బాల ఈశ్వరయ్య.. చంద్ర కుమారి ఈకార్యక్రమం లోలయన్స్ కుందుం వెంకటేశ్వరరావు చెన్నారెడ్డి సతీష్ .. యర్రా ఆంజనేయ స్వామి.కోప్పెళ్ల సత్యనారాయణ రాజు జామి సత్యనారా యణ మొటూరి వెంకట రత్నం వశిష్ఠ లియో క్లబ్ అనూష. నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## భయపడని అంగన్వాడీలు అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం







**నర్సాపురం, మేజర్ న్యూస్ :** అంగన్వాడి ఉద్యోగులపై రాష్ట్ర ప్రభుత్వంఎ స్మా ప్రయోగించేందుకు సిద్ధమైనప్పటికీ సమస్యలపై పోరాడుతూనే ఉన్నారు. సిఐటియు ఆధ్వర్యంలోఅంగన్వాడీలు చేపడుతున్న సమ్మె 28వ రోజుకు చేరుకున్నది. స్థానిక మండలం పట్టణంలోని అంగన్వాడీలు అంబేద్కర్ సెంటర్ చేరుకుని నిరసన కార్యక్రమం చేపట్టారు. ప్రభుత్వం ఎనిమిదో తేదీ సాయంత్రం ఐదు గంటల లోపు ప్రతి ఒక్కరు అంగన్వాడి కేంద్రాలను తెరవాలని డెడ్ లైన్ విధించిన గాని మా సమస్యలు పరిష్కారమయ్యే వరకు సమ్మె విరమించేది లేదని పెద్ద ఎత్తున అంగన్వాడీల నిరసన కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రభుత్వం అంగన్వాడీల సమ్మెకు వ్యతిరేకంగా జీవో ఎస్మా ను ఉపసంహరించుకోవాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముచ్చర్ల త్రిమూర్తులు మాట్లాడుతూ కార్మికులు ఉద్యోగులపై ప్రభుత్వం నిర్బంధాలను ప్రయోగించటం మామూలేనని ఇట్లాంటి నిర్బంధాలను ఉద్యోగులు కార్మికులు చరిత్రలు ఎన్నో చూశారని నిర్బంధాలు చేసిన వాళ్ళు కాలగర్భంలో కలిసిపోయారని రానున్న మూడు నెలల కాలంలో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూడా ఇంటికి సాగనంపుతరని హెచ్చరించారు. తక్షణం అంగనవాడి సమ్మె మీద ప్రభుత్వం తీసుకొచ్చిన ఎస్మా ను ఉపసంహరించుకోవాలని సూచించారు. అంగన్వాడి న్యాయమైన కోరికలు పరిష్కారమయ్యే వరకు సమ్మె ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ కార్యదర్శి పొన్నాడ రాము,అంగన్వాడి నాయకులు తదితరులు పాల్గొన్నారు. సోమవారం అంగన్వాడీల ఆందోళనకు సిఐటియు మద్దతు తెలుపుతూ ప్రదర్శన నిర్వహించారు.

# సమస్యలు ఉంటే తెలపండి

**- వైసిపి ఇన్చార్జి గుడాల గోపి**



**పోడూరు,మేజర్ న్యూస్ :**మండలం కొమ్ముచిక్కాల గ్రామంలో మన ప్రభుత్వం గడపగడప కార్యక్రమంలో పాలకొల్లు నియోజకవర్గం వైఎస్ఆర్సిపి పార్టీ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి )వారి తనయుడు గుడాల సాయి బాలాజీ, పాల్గొన్నారు. ఉత్సాహంగా సాగుతున్న గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమం గడప గడపలోను స్వాగతం పలుకుతున్న ప్రజలు తన దృష్టికి వచ్చిన సమస్యలను అక్కడకక్కడే పరిష్కరిస్తు, ఎవరికి ఏ అవసరం ఉన్నా మౌళిక సదుపాయాలు సరిగా అందకపోయినా తన దృష్టికి తీసుకురావాలని అధికారులతో చర్చించి పరిష్కరిస్తానని గోపి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోమాజీ డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ , జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు ఎంపీపీ సబ్బిలి సుమంగళి సాగర్ పోడూరు మండల కన్వీనర్ పితాని సత్యనారాయణ , (చిన్న) కొమ్ము చిక్కాల వైసిపిఇంచార్జ్ గుంటూరి చంటి రాజు, కొమ్ము చిక్కాల గ్రామ అధ్యక్షులు నాగరాజు బాలాజీ వర్మ , మాజీ ఏఎంసి చైర్మన్ సాల నరసయ్య గారు పోడూరు మండలం వైయస్సార్సీపికమిటీ సెక్రటరీ గుంటూరు దుర్గాప్రసాద్ రాజు సచివాలయం కన్వీనర్ తానేటి సురేష్ , గుంటూరు దుర్గ ప్రసాద్, రాష్ట్ర మహిళా సెక్రటరీ మద్దా చంద్రకళ , గ్రామ ఉపాధ్యక్షులు కూచులపాటి కొండా రాజు , పాతపాటి కొండరాజు , గొట్టుముక్కల రామకృష్ణ నాగరాజు రమేష్ రాజు నాగరాజు రామకృష్ణ రాజు ఎరక రాజు పెద్ది రాజు , మారంపూడి చిన్న , తానేటి ఏసు ఎనక రాజు రామకృష్ణ రాజు వైస్ ప్రెసిడెంట్ రాజు, సింగపూర్ గొట్టుముక్కల రామకృష్ణ రాజు జుట్టుకు శ్రీను బళ్ళ చలం , బూడితి శ్రీను ,కొర్రపాటి వీరస్వామి దిగుమర్తీ నాగరాజు నంబూరి గంగ పవన్ , పైల రాజ్యశ్రీ మొదలగు గ్రామ సర్పంచులు గ్రామ అధ్యక్షులు వాలంటరీలు గృహసారథులు రెవెన్యూ సిబ్బంది కోడూరు ఎమ్మార్వో ఎంపీడీవో ఆర్ ఐ వీఆర్వో వీఆర్ఏ కొమ్మ చిక్కాల ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ మ ముఖ్య నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు.

# జన భాగీధారీ -ప్రజల భాగస్వామ్యం

**- 10న నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు పోటీలు**
**- నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణ**



**ఏలూరు,మేజర్ న్యూస్:**జన భాగీధారీ -ప్రజల భాగస్వామ్యం -జనవరి 19వ తేదీన విజయవాడలోని స్వరాజ్య మైదానంలో 125 అడుగుల ఎత్తైన డాక్టర్ బి.ఆర్అంబేద్కర్గారి విగ్రహాన్ని "సామాజిక న్యాయ మహాశిల్పం "పేరుతో గౌరవముఖ్య మంత్రి వర్యులు ఆవిష్కరించనున్నారని ఏలూరు నగరపాలక సంస్థ కమీషనరు ఎస్.వెంకటకృష్ణతెలిపారు. ఆకార్యక్రమాన్ని పురస్కరించుకొని 10వ తేదీ బుధవారం మధ్యాహ్నం 3.00 గంటలకు ఇంటర్మీడియేట్ ఆపై చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు,26 సంవత్సరాల వయసు దాటిన యువతి యువకులకు వేరువేరుగా వకృత్వ పోటీలు నిర్వహించ బడును. పోటీలో నెగ్గిన విజేతలకు మొదటి బహుమతిగా మూడువేల రూపాయలు రెండో బహుమతిగా 1000 రూపాయలు వెలసి 8 వేల రూపాయలు నగదు బహుమతిగా ఇవ్వబడును. ఏలూరు నగర కార్పొరేషన్చే ప్రశంసా పత్రము బహుకరించడం జరుగుతుందన్నారు. కనుక నగరంలోని విద్యార్థిని విద్యార్థులు యువతీ యువకులు ఈ క్రింది అంశాలపై మాట్లాడేందుకు సమాయత్తం కావలసిందిగా కోరారు. ఆసక్తి గల వారు తమ పేర్లను ప్రాజెక్ట్ ఆఫీసర్ అండ్ మేనేజర్ పి కృష్ణమూర్తి వారికి 10వ తేది ఉదయం 10.00 గంటలలోపు అందజేసినమోదు చేసుకోవాలన్నా రు. ఇంటర్మీడి యేట్,ఆపైవిద్యార్థులకుఆర్థిక వేత్తగా అంబేద్కర్,విద్యార్థినులకుసామాజికఉద్యమకారునిగా అంబేద్కర్, యువకులకు - అంబేద్కర్, కుల నిర్మూలన-యువతులకు అంబేద్కర్, రాజ్యాంగ నిర్మాణం అంశాలపై పోటీలు ఉంటాయన్నారు. అదే విదంగా 8 నుంచి 10 వ తరగతి విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు 10వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటలకు నిర్వహించబడతాయన్నారు. విద్యార్థులకు అంబేద్కర్ ఆలోచనలు, విద్యార్థినులకుఅంబేద్కర్ రచనలు, ముఖ్యాం శాలపై పోటీలు నిర్వహించబడతాయన్నారు.

# కొనసాగుతున్న 'మున్సిపల్' సమ్మె

**ఏలూరు, మేజర్ న్యూస్ :**ఏఐటీయూసీ నాయకత్వంలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె సోమవారం ఎనిమిదవ రోజుకు చేరింది .సోమవారం నాడు ఏలూరు నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద ఏఐటియుసి సమ్మె శిబిరంలో ఏఐటియుసి నాయకులు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు నల్ల దుస్తులు ధరించి కూర్చున్నారు. నిరవధిక సమ్మె శిబిరమును ఏపీ ప్రజారాజ్యమండలి ఏలూరు జిల్లా కన్వీనర్ బల్ల కనకదుర్గారావు జిల్లా నాయకులు తమ్మ విశ్వేశ్వరరావు సందర్శించి తమ మద్దతును తెలిపారు. ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ ఏలూరు జిల్లా కార్యదర్శి బజంత్రీ శ్రీనివాసరావు ఏఐటియుసి ఏలూరు ఏరియా కార్యదర్శి ఏ అప్పలరాజు మాట్లాడుతూ శనివారం నాడు రాష్ట్ర మంత్రులు డీఎంఏ అధికారులతో జరిగిన చర్చిల సారాంశమును తెలిపారు. రాష్ట్ర నాయకత్వం సమ్మెను నిలుపుదల చేయమని చెప్పే వరకు సమ్మెను కొనసాగించాలని వారు కోరారు. ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు బండి వెంకటేశ్వర రావు ఎఐటియుసి జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు పోలా భాస్కరరావు గేదెల నాగేశ్వరరావు ఏపీ మున్సిపల్



వర్కర్స్ యూనియన్ నాయకులు పి.వంశీ కిరణ్ మరియదాసు ఎలగాల శివకుమార్ కాకాని సుబ్బారావు కిలారి వెంకన్న దుర్గారావు అంతరాజు లీల ప్రసాద్ సిహెచ్ మోజెస్ బంగారు రమణమ్మ ధనియాల పద్మావతి ఏ ఉమా బంగారు నాగమణి వరాలమ్మ కే మల్లమ్మ తంగేళ్ల అమ్మ వై చిన్నమ్మ ట్యా ప్ ఇన్స్పెక్టర్ బి నారాయణరావు వాటర్ ట్యాంక్ డ్రైవర్ ఎస్ శ్రీనివాసరావు కందుల శ్రీనివాస్ వాటర్ సప్లై యూనియన్ నాయకులు డి వెంకటేశ్వరరావు కె వెంకట రామయ్య ఎస్.కె అక్బర్ సబ్ డిరవి పవన్లక్ష్మికే ప్రసాద్ఏసు కోటేశ్వరరావు రవిశంకర్ అమర్నాథ్ తదితరులు పాల్గొన్నారు.

## బీసీ బహిరంగ సభ పోస్టర్ విడుదల



**రాజమండ్రి,మేజర్న్యూస్:** బీసీ చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఫిబ్రవరి 11న తాడేపల్లిగూడెంలో జరిగే బీసీ బహిరంగ సభకు సంబంధించిన వాల్ పోస్టర్ విడుదలచేశారు. రాజ్యసభ సభ్యులు పిల్లి బోస్, ఎంపి మార్గాని భరత్,డాక్టర్ గూడూరి శ్రీనివాస్ , బీసీ చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షులు వీరవల్లి శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరటి కట్ల త్యాగరాజాచారి,రాష్ట్ర కార్యదర్శి కుక్కల యుగంధర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బండిఆదికృష్ణ,కట్టాశ్రీనివాస్,రాష్ట్ర బీసీ నాయకురాలు మార్గాని సుశీల తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆళ్లనాని శ్రీకారం



**ఏలూరు,మేజర్న్యూస్:** ఏలూరు నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా సోమవారం మాజీ డిప్యూటీ సీఎం, ఏలూరు శాసనసభ్యులు,ఏలూరు వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఆళ్లనాని 10వడివిజన్కార్పొరేటర్ పైడి భీమేశ్వరరావు ఆధ్వర్యంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ బొద్దాని శ్రీనివాస్,మేయర్ నూర్జహాన్ పెదబాబు,డిప్యూటీ మేయర్లు, గుడిదేశీ శ్రీనివాస్ ,నూక పెయి సుధీర్ బాబు ఏలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ నెరసు చిరంజీవి కోఆప్షన్ సభ్యులు, చైర్మన్లు, కార్పొరేటర్లు , వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, మహిళలు, 10వ డివిజన్ ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దిశ యాప్పై విద్యార్థినులకు అవగాహన



**ఏలూరు,మేజర్న్యూస్:** ఏలూరు ఆదివారపు పేటలో ఉన్న ఆంధ్ర రత్న దుగ్గిరాల గోపాలకృష్ణయ్య హైస్కూల్లో ఉన్న విద్యార్థినులతో దిశ యాప్, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ , సోషల్ మీడియా వలన కలుగు నష్టాలు తీసుకోవల సిన చర్యలను గురించి దిశా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విశ్వం, మహిళా ఎస్ఐ కాంతిప్రియ విద్యార్థినిలకు అవగాహన కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దిశా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ విశ్వం మాట్లాడుతూ విద్యార్థులు గుడ్ టచ్,బ్యాడ్టచ్ను గురించి విద్యార్థులకు అవగాహనను కల్పించారు. దిశ యాప్ను కలిగి ఉంటే పోలీసు వారు మీ వెంట ఉన్నట్లే అనే భరోసా కలుగుతుందని ప్రత్యేకంగా టోల్ ఫ్రీ నెంబర్ 112, డయల్ 100 ఫోన్ చేసిన వెంటనే పోలీసు వారు 10 నిమిషాలలో బాధితుల చెంతకు చేరుతారని వివరించారు.,